The First Telugu Bi-weekly in Andhra Desa. The only Telugu Newspaper for H. E. H The Nizam's Dominions.

గోలకొండ పత్రిక

ప్రతి సోమ, గురువారములు ప్రకటింపబడును

హైదరాబాదు, (దక్కన్.)

సం॥చందా రూ 8-0-0 అర్థ ,, ,, 3-12-0 విడి ప్రతిక 0-1-8	GOLKONDA PATRIKA HYDERABAD. Dn. MONDAY 30-4-1934	ఒక వారము తరువాత ప్రాతప్రతికలు విలువ పరిగణింప బడును.

సంపుటము ౧ | శా. శ. ౧౮౫౬ శ్రీభావనామసం॥ అధికవైశాఖ బ॥౧ సోమవారము ౩౦-౪-౧౯౩౪ | సంచిక ౯౬.

[illegible] శాస్త్రము * * కుమారతంత్రము

[illegible] నిర్వచనము

([illegible])

[illegible] పాలు లేనిచో కర్తవ్యము

శ్లో. [illegible]
[illegible] సం. శి.

శిశువు [illegible] తల్లియొక్క పాలను త్రాగుటయే శ్రేష్ఠము, [illegible] శ్రేష్ఠముగ లవారు గాను [illegible] పాలు [illegible]

[illegible] విశేషముగా [illegible] ప్రమాణ [illegible] సంగ్రహముగా [illegible] తెలియుటకై వ్రాసెదను.

[illegible] ఆరోగ్యము [illegible] వయసు తెలిసిన [illegible] అవతరవిహార [illegible]

[illegible] శిశువునకు [illegible] కలుగును. [illegible] శిశువుయొక్క [illegible]

[illegible] నియమములు [illegible] గలవు. [illegible] చేసినట్లు [illegible]

పాలయొందలి దోషములు

శిశువులకొసంగు పాలు దోషరహితముగా నుండవలయును. లేనిచో [illegible] శిశువు [illegible] కలుగవచ్చును. [illegible] దోషయుక్తమని గుర్తించవచ్చునో [illegible] చాల జాగరూకతగా నుండవలయును. లేనిచో [illegible] సేవనముచే వాతపిత్తశ్లేష్మములు ప్రకోపమునుచెంది పాలయందు దుర్గుణములను కలుగజేయును. ఇదియే ప్రధానముగా పాలు చెడుటకు కారణము:

వాతదూషిత స్తన్యపరీక్ష.

సూ. [illegible]
[illegible]
[illegible] స్తన్యం క్షీరమభిశ్లేష్యం.
చ. శా.

ఎఱుపు నలుపు మిశ్రమమైన రంగుగాగాని ఎఱుపురంగుగాని యుండినను, [illegible] ఉష్ణముతో [illegible] శిశువునకు తృప్తికలుగ [illegible] శిశువు సన్నగిల్లుచుండినను, (చిక్కిపోవుచున్నను) [illegible] వాతముచే దూషితమైనట్లు (చెడిపోయినట్లు) గ్రహింపవలయును.

పిత్తదూషిత స్తన్యపరీక్ష.

సూ. కృష్ణ [illegible]
[illegible]
[illegible] క్షీరమభిశ్లేష్యం.
సు. శా.

నలుపుగాగాని [illegible] పచ్చగాగాని [illegible] యున్నను, [illegible] వాసనగాగాని యున్నను, [illegible] వ్యాధులను కలిగించుచున్నట్లుండినను. అట్టిపాలు పిత్తముచే దూషితమైనట్లుగా గ్రహింపవలయును.

శ్లేష్మదూషిత స్తన్యపరీక్ష.

సూ. [illegible]
[illegible]
[illegible]
[illegible] క్షీరమభిశ్లేష్యం.
సు. శా.

మిక్కిలి తెలుపుగాగాని మిక్కిలి తీపిగాగాని ఉప్పగాగాని [illegible] పెరుగు మజ్జిగ మొదలగు వాటియొక్క వాసనవంటి వాసనగాగాని, [illegible] గాయున్నను, [illegible] మొదలగు శ్లేష్మసంబంధములగు వ్యాధులను కలుగజేయుచున్నట్లుండినను, అట్టిపాలు శ్లేష్మము [కఫము] చే దూషితమైనట్లు గ్రహింపవలయును.

పాలుచెడిన యెడల చికిత్స

సు. [illegible]
[illegible]
[illegible]
సు. శా.

[illegible] పాలయందలి దోషములు [illegible] వాత పిత్త శ్లేష్మ [illegible] చేయించుట, [illegible] చేయించి పాలయందలి దోషములను పోగొట్టవలయును.

[illegible] గ్రహింపవలయును.

[illegible] కలుగకుండుటకై [illegible] కషాయము [illegible] త్రాగించుచుండవలయును

సూ. [illegible]
[illegible]
[illegible] ప్రశస్యతే.
చ. శా.

[illegible] కషాయము [illegible] పాలయందు [illegible] కషాయమును దినము నకు [illegible] ఉపయోగించవలయును.

తల్లి లేక మేకపాల నుపయోగించుట

[illegible] పాలు చెడిపోయిగాని [illegible]

శ్లో. [illegible]
[illegible]
సు. శా.

శిశువునకు [illegible] మేకపాలనుగాని ఆవుపాలనుగాని [illegible] త్రాగింపవలయును.

[illegible] ఉపయోగించుటకు [illegible] చాలామంచిది.

పక్కబట్టలు

సూ. [illegible]
[illegible]
[illegible]
[illegible]
సు. శా.

శిశువునకు పరుండుటకై మెత్తగానుండునట్లు పక్కవేయవలయును. [illegible] మొదలగువాటియొక్క [illegible] తెల్లనిబట్టలను [illegible] ఉపయోగించవలయును. [illegible] వేయుచుండవలయును. [illegible] పక్కగావుండ [illegible] పాలమడ్డి మొదలగు [illegible] ద్రవ్యములచే [illegible] ప్రక్క వేయుటకును కప్పుటకును ఉపయోగించవలయును.

(ప్రశేషము)

కావలయును

విక్టోరియా మెమోరియల్ అనాథశాల సమూరున గరుస్కూలుకు ఇద్దరు ఉపాధ్యాయులు కావలయును. నెల ౧కి ౩౦ నుంచి ౩౦ రూపాయలవరకు గ్రేడు యివ్వబడును. హిందువుల ఆడపిల్లలు మొగపిల్లలకు తెనుగు శాస్త్రము మతబోధన మొదటితరగతి నుంచి నాల్గవతరగతివరకు నేర్పగలమిక్కి కావలెను. వయస్సు ౪౦ సంవత్సరముల లోగ నుండవలెను. అద్దిలో యెంతవరకు జ్ఞానము యేమితేము తెలుపవలెను. ఉపాధ్యాయునికి యిచ్చట యిల్లు యివ్వబడును. అర్జీలు మొహాతమిమ్ ఆఫీసుకు ఖుర్దాద్ నెల ౩౦ వ తేది ౧౩౪౨ ఫసలీ లోగ రావలయును.

స. యు. అలీకస్ మొహాతమిమ్.

జిల్లాల వార్తలు

ఉస్మానాబాదుజిల్లాలో బందిపోటు

ఏప్రిలు ౧౨ వ తేదికి సరియగు ఖుర్దాదు ౮ వ తేదీన ఉస్మానాబాదు జిల్లాలో నెల్వాయ్ గ్రామములో ఒకధనికునియింట బందిపోటు దొంగలు జొరబడి అతనిని యింటిలోనుండువారిని తీవ్రముగా కొట్టిరి. గొప్పగాయములయ్యెను. దొంగలు ఏమియు తీసుకొనకనే పోయిరి.

పిట్లాంగ్రామములో ప్లేగు

నిజామాబాదుకు ౩౦ మైళ్ల దూరములో ప్లేగు ప్రారంభమైనదని తెలియగనే నిజామాబాదుజిల్లాసివిల్ సర్జను అగు డాక్టరు వెంకటచంద్రగారు వెంటనే ఆగ్రామమునకుపోయి అక్కడివారలకు టీకాలువేయించుకొనవలసినదని బోధించి, ఒకరోజునవర్షము జోరుగాకురియుచున్నను వారు చున్న ఒకయింటిలోనే సభ్యవెలిగించి ౮౦ మంది గ్రామస్థులకు టీకాలువేసిరి. సాధారణముగా దూరపుగ్రామాలలో ప్లేగువచ్చినపుడు అదియెంత తీవ్రముగా నున్ననసరే, అసిస్టెంటుసర్జనులు పంపబడువారు. అట్టిది శ్రీ, వెంకటాచంద్రగారు సివిలుసర్జనైయుండియు స్వయముగా పోవుటచే ప్రజాభిమానమునకు పాత్రులైరని ఒకవిలేఖకుడు బులెటిను పత్రికకు వ్రాసెను.

వరంగల్లులో పోలీసులు కవాతుచేయు స్థము ఇప్పుడున్న దానికంటె పెద్దదిచేయబడుచున్నది. అందుకై హనుమకొండ ఆబ్కారిసాహారముకు సంబంధించిన భవనమొకటి సంపాదింపబడనున్నది.

ఖమ్మంమెట్టుకు మార్కెట్టు

ఇటీవలలో ఖమ్మంమెట్టుకు నలిచిప్పట్టిరుకు కార్యాలయమునకు సమీపమున కూరగాయల ముళ్లకు ఒకమార్కెట్టు నొకదానిని కట్టించుటకై ౭౮౦౦ చదరపుగజముల స్థలముకొనబడినది.

—బులెటిన్

బందిఖానా

మహబూబాబాదులో బంధ్ఖనిలచుటకై బంధ్ఖానా నొకదానిని కట్టింపదలచి ప్రభుత్వమువారు స్థలమునొకదానిని కొనుచున్నారని బులెటిను పత్రికవ్రాయుచున్నది.

బీదరులో నవాబ్ బసాలత్ జా బహాదురుగారు

సాహెబ్జాదానవాబ్ బసాలత్ జా బహాదరుగారు బీదరులో విడిదిదిగిన భవనమునకు కాపలాగానుండుటకై బీదర్ జిల్లా పోలీసుఅధికారియగు [illegible] కొందరు పోలీసుకానిస్టేబిలులను పంపిరి. బీదరుపట్టణములో వీధులయందు దీపములు వెలిగించుటకు ఏర్పాట్లు పూర్తిచేయబడినవి. కోటపై ఉదయము సాయంకాలముగూడ [illegible]చున్నారు. సాహెబ్జాది బహాదరుగారు [illegible] చేయుచు బాసే సంధానమున్నలో [illegible] దేవాలయ భాగములను సందర్శించిరి

వరంగలు ప్రజలు ఫైర్ యింజనును కోరుట

వరంగల్లు ప్రజలప్రార్థనపై జి.యస్. దేశపాండ్యా శివాశీర్వాదరుగారు ఒకసభ నేర్పరచిరి. రాజాధర్మకరణబహాదరుగారుఅధ్యక్షతవహించిరి దేశపాండ్యాగారు ఈమధ్య వరంగల్లుదగ్గర జరిగిన అగ్నిప్రమాదమును వర్ణించి వరంగల్లు పట్టణమునకు సొంతఫైర్ ఇంజన ఒకటియుండుట మంచిదని సూచించిరి. మరికొందరు ఉపన్యసించిన తర్వాత రాజాధర్మకరణ బహాదరుగారు ప్రజలు తమకు సాధ్యమైనంతవరకు చందాలు వసూలు చేసినచో ఫైరుఇంజను తెప్పించుటకగు మిగతఖర్చునకు ద్రవ్యము నిప్పించుటకు ప్రభుత్వమువారితో చెప్పెదనని చెప్పిరి.

సభలో ఒకరు చందాదారుల పట్టికను ప్రారంభించుటకుగాను మరియొకసభ చేయవలెనని సూచించిరి. ఈమధ్యజరిగిన అగ్నిప్రమాదములో అగ్నిని చల్లార్చుటకు శ్రమపడిన పోలీసుకానిస్టబిలులకును, రైల్వేపనివాండ్రకును యితరసర్కారునౌకర్లకును, తదితరులకును రూ ౧౦౦ లు మొదలుకొని రు ౫౦ ల వరకును వెండిపతకములును బహుమానములుగా నీయబడెను.

కొండపాక వార్తలు

(స్వ.వి.)

హనుమకొండ, ౧౬-౪-౨౬:—

జమాబంది

సిద్దిపేట తాలూకాలోచేరిన ఈగ్రామమందు జమారు ౧౦-౧-౩ దినములనుండి జనాబ్ మౌల్వీ సయ్యద్ అహమద్ అలిసాహెబ్ (తహశ్శీల్ దారు, సిద్దిపేట)గారు ఇచ్చట మామిడితోటలో వేయబడిన డేరాలోనివసించి జమాబంది చేయుచున్నారు గ్రామ పటేలుపట్వారీలు గ్రామమంతయునుండి జమాబందిపనులు సరవేర్చుకొని కొందరు వచ్చుచు మరికొందరు పోవుచున్నారు వీరితోకవిని „మౌల్వీమహమ్మదు సమీసాహెబ్ (గిర్దావర్, హల్కా కొండపాక)గారు గూడ, ఇచ్చటి గ్రామచావడిలో బసచేసియున్నారు. పై తహశ్శీల్దారుగారు ఇంక కొన్ని దినము లిచ్చటనే నివసించగలరని తదితర ఇటీవలయములో పెదవారితోపా రెడ్డిగారు (మొకద్దం కోత్వాలి, కొండపాక) సర్కారి అధికారుల కేలాటి శ్రమలేకుండ సదుపాయము చేయుచున్నారు.

రైతుల స్థితి

ఇచ్చటిరైతులు ౧౦-౧-౩ దినములనుండి పరికోతలు ప్రారంభించియున్నారు ధాన్యమువిషయమై ఏలాటి ఆక్షేపలు కనుపడుటలేదు ఇకముందేమి జరుగునో!

స్ఫోటకము తగ్గుట

దైవకృపవలన ఇచ్చట స్ఫోటకబాధ కొంతతగ్గి ప్రజలు క్షేమముగనేయున్నారు

హత్యలు, ఉపద్రవములు!

నాందేడుజిల్లాలో భాన్సియా పోలీసు ఠాణాకులో నిన ప్రదేశములో ఒకచోట షఫుద్దీన్ గౌసుద్దీనులను అబ్దుల్ అలీ చిన్న బాకుతో పొడిచిరి. అగాయముతో నాయిద్దరును మరణించిరి.

ఔరంగాబాదుజిల్లాలో యుూళ్ల పోలీసు ఠాణాకు లోబడియున్న మాపోటి గ్రామములో మహమ్మద్ గోరిఅను నతడును ఖాసంఅను నతనిని చంపగా ఆరెండవయతడు నీటిలోపడి మరణించెను.

నిజామాబాదు జిల్లాలో నిజామాబాదు పోలీసుఠాణాకు లోబడిన గోబరుపల్లిలో రాజిగాడును మరికొందరును నన్నిగానిని కొట్టగా అతడు ఆదెబ్బలతో మరణించెను.

మెదకు జిల్లాలో బాలాపు పోలీసుఠాణాకు లోబడిన ప్రదేశములో బాలిగానిని ఒకరు కొట్టగా అతడు మరణించెను.

ఉస్మానాబాదు జిల్లాలో కల్లంపోలీసు ఠాణాకు లోబడిన దేపాల్ గ్రామములో ౭ మంది బందిపోటు దొంగలు రంగనాథుని యింటిలో ప్రవేశించి రంగనాథుని భార్యను బిడ్డలను కొట్టి చంపిరి. అయితే ధనమేమియు నష్టముగాలేదు.

ఈ కేసుల వివరములను అన్నిటిని ఆయా ప్రాంతముల పోలీసు అధికారులు పరిశోధించుచున్నారు.

నిజాంరాష్ట్రీయుల మొఱలు

చందాకై విన్నపము

ఈగ్రామమునకు (౧) గోలకొండపత్రిక (౨) రహబరెదక్కన్ (౩) వైతొన్ (౪) వార్తా వినపత్రిక [[illegible]] తెప్పించు. యీపత్రికలలో శ్రేష్ఠమైన మాతృభాషాపత్రిక [గోలకొండపత్రిక]గాని యిప్పుడు ౬ మాసముల చందా పూర్తియై మరు చందాపంపనందున మొన్న మొన్ననే వి. పి. [illegible] ... ఇంతవరకు చిందిల్లుచున్నారము. వలి చందాధన మెట్లు సిద్ధమగునోయని విచారగ్రస్తముగ నున్నది. విద్యా భాషాభిమానము గలవారలై త్వరలో ప్రకటించుటకై తగుద్రవ్యసహాయ్యము చేయగలరని గ్రామస్థులము ప్రార్థించుచున్నారము.

ఈగ్రామమునకు చేయసేదాపవరమనే గ్రామముగలదు. అచ్చట శ్రీయుతులు నర్సారెడ్డి పటేలు గారుగలరు. వీరు మిక్కిలి ఉదారశీలురు. పత్రికాభిమానులు వీరు మొదటినుండి గోలకొండపత్రికను మరియు హైబరేదక్కను పత్రికలను తెప్పించుకొనుచు చందా చెల్లించుచున్నారు. వీరు దినమంతయు వ్యవహారములందుండి రాత్రివేళ పత్రికలు పఠించుచుందురు. మొన్ననే వెలువడిన గోలకొండపత్రిక సంచిక [౧౦] ప్రకటింపబడిన ... "మా పత్రికాస్థాపనము" అను దానిలో ౧౧ నవంబరు పత్రికను వారు తీర్ఘదృష్టిగా చూచుచున్నారు. ... "తగ్గింపుచందా" అనుమాటను. బాగుగ చదివి పత్రికకై చేసిన కొలది సహాయ్యము చేయుదు మంతవరకు తప్పకొందరమ్మ పత్రికలను పూర్వమువలెనే అభిమానముతో ప్రోత్సహింపగలరని పెద్దిగారి ఉదారత్వము మరియు సత్యసంధ్యత్వము విశదమగుచున్నది. పరోపకారము, పత్రికాభిమానము వేనోళ్ల బాడబడుచున్నవి. పరమేశ్వరుడు వీరిని చిరకాలముండునట్లు దీవించుగాక.

బావిగోడకై మొఱ

... గ్రామసమీపమున నొక్కమంచి బోడబావి గలదు. ... పడిపోయినది. ... బావిగోడలేక అపాయకరముగ నున్నది. ... శ్రద్ధవహింతురు గాక

మాలమాదిగలవిద్య

[illegible] మాల మాదిగపిల్లలు [illegible] హిందూ [illegible]

హిందువులు, [illegible] పాఠశాలలు [illegible] మాలమాదిగపిల్లలు [illegible]

కొలనుపాక మాలమఠము

ఈమఠము శ్రీ సోమేశ్వరునకు [illegible]. ఇందలి మఠాధిపతులు మాల జంగమయ్యలు. [illegible] ధాన్యము [illegible] ప్రార్థించుచున్నారు,

కొలనుపాక మాదిగమఠము

ఈ మఠాధిపతులు మాదిగలాతికి సంబంధించిన వారే [illegible] పంచాంగములు, గద్దెలు, [illegible]

ఇంత [illegible] మఠమునకు ఇంకొకొంత గొప్ప [illegible] చేయుటకై [illegible]

కరీంనగర్ జిల్లా కేశవ పట్టణము పరవస్తు జయ్యబ్బగారి మఠము

ఈ మఠమును [illegible] మాలమాదిగ [illegible] మాల మాదిగలు ప్రార్థించుచున్నారు.

హైదరాబాదు

బజారు ధరలు

(కోఠారవు ఆత్మారామ [illegible] ఉస్మాన్‌గంజి)

30—4—1934

గోధుమలు:-తెల్లాల్య మొదలు పల్లా18		రు13	అ 0
బియ్యము:—దొడ్డువి	మొ	10	6
	వరకు	11	8
,, నావకరాంలు కొత్తవి	మొ	11	0
	వరకు	11	0
డిటో	పాతవి మొ	12	0
,, క్రిచిసాంబారులు	కొత్తవి,,	12	0
డిటో	పాతవి	14	0
,, రామసాగరాలు	కొత్తవి	10	8
డిటో	పాతవి	11	12
[illegible]	మొదలు	18	0
డిటో	వరకు	20	0
కందులు	పెద్దవి	9	4
	చిన్నవి	8	6
కందిపప్పు	పెద్దది	12	8
	చిన్నది	11	12
[illegible]		8	4
పెసపప్పు		12	4
[illegible]		6	4
[illegible]		7	0
[illegible]		12	4
[illegible]		4	0
[illegible]		7	12
[illegible]		11	0
[illegible]		8	4
[illegible]		6	12
పల్లి గింజలు	మొ	6	0
అలచందలు		7	8
[illegible]		6	0
బటానాలు		6	4
బెల్లము		13	0
	వరకు	15	0
ఎఱ్ఱచక్కెర		15	0
వేరుసెనగ గింజలు చిన్నవి	మొ	8	4
పసుపు		14	0
మిరపకాయలు	మొదలు ,,	50	0
	వరకు ,,	55	0
చింతపండు	మొ	7	0
	వరకు	7	8
మెంతులు మంచివి 16 సేర్లకు		1	7
అల్లం 12 సేర్లకు	మొదలు	1	4
	వరకు	1	8
వేరుశెనగనూనె	12	2	2
నెయ్యి	408	81	0
తెల్లగడ్డలు	మొ 12	1	8
ఎఱ్ఱగడ్డలు పల్లా18	మొ	8	0
	వరకు	4	0
మద్రాసు చక్కెర	దొడ్డుది	18	8

పింగిలిజనార్దనరెడ్డిస్మారకనిధి

విద్యార్థివేతనములు

ప్రతిసంవత్సరమువలె ఎండకాలపు సెలవుల తర్వాత జూన్ ౧ వ తేదినుండి ఒకటిగాని రెండుగాని విద్యార్థివేతనము లియ్యబడును. ప్రాతవిద్యార్థులు తాము చదువుతరగతి పరీక్షలో కృతార్థులైనట్లు కాలేజీనుండి సర్టిఫికెట్లతోసహా రెండవ సంవత్సరమునకై దరఖాస్తులు పంపుకొనవలెను. కొత్త అభ్యర్థులు.

(౧) ముల్కీ-ననడు, (౨) ఆరోగ్యసనడు, (౩) మెట్రికు లేదా లేక అంతకన్న పై పరీక్షలలో కృతార్థులైనట్టినసడు, (౪) నడవడికసనడు, (౫) బీదతినవుసనడు, వీటితో సహా తామేమి చదువదలచినది తెలుపుచు దరఖాస్తులు పంపుకొనవలెను. సైన్సు, లేక టెక్నికల్ శాఖలకు చదువదలచినవారే. దరఖాస్తులు మేనెల ౧౫ వ తేదీలోగా నాకుచేరవలెను. తర్వాతవిచ్చు దరఖాస్తులు చూడబడవు. రెడ్డివిద్యార్థులే దరఖాస్తులియ్యవలెను.

ఇట్లు

/ సుప్రతాపరెడ్డి

కార్యదర్శి

తగ్గింపు చందా

౧ ఖుర్దాదు ౧౩౪౩ ఫ॥ నుండి ౧౫ తీరు ౧౩౪౩ ఫ॥ వరకు, అనగా ఖుర్దాదు నెలలో క్రొత్తగా చేరు చందాదారులకు, సంవత్సరమునకు రు ౬-౦-౦ లకే మా పత్రిక పంపెదము. మంచి సమయము. ఆలసించిన చో తరువాత నిరాశ చెందెదరు.

వ్యవస్థాపకుడు

గోలకొండ పత్రిక
భావనామ సం॥ అధిక వైశాఖ బ॥ ౧
సోమవారము

ఇతర సంస్థానములు

ఇంతకు పూర్వము మేము మన రాష్ట్రమందు తయారుచేయబడు అగ్గిపెట్టెలపైన మన ప్రభుత్వము వారు విధించిన పన్నును గూర్చి మా యభిప్రాయము నిచ్చుచు, దానివలన ఇప్పటికిని ప్రారంభదశలోనే యున్న ఎదగని మన రాష్ట్రీయమైన అగ్గిపెట్టెల పరిశ్రమయొక్క అభివృద్ధికి ఈ పన్ను గొప్ప అడ్డంకియగునని చెప్పి "పిలుపు డీరా కూడనే ఈ నూతన సుంకములను రద్దుచేయవలయు" నని కోరియుంటిమి. ఈ పన్నును విధించు విషయమున ఇతరసంస్థానములను చూడుడు మన సంస్థానమును చూడుడు. మన సంస్థానము వారు ఒకవిధముగా అనవసరమైన తొందరపడిరని మాకు తోచుచున్నది. ఎట్లనగా ఈ అగ్గిపెట్టెల పైని యక్సైజు పన్నును అమలు పరచుటయందు మన ప్రభుత్వము వారు మొట్ట మొదటి వారైరి. అంతేకాక పన్ను మొట్టమొదట బ్రిటిషు ఇండియా శాసనసభలో ఇండియా ప్రభుత్వమునందలి ఆర్థిక సభ్యుడు కోరినంత విధింపబడినది.

సంస్థాన ప్రభుత్వములు తమ రాజ్యములందు తయారుచేయబడు అగ్గిపెట్టెలపై పన్ను అమలు పరుచవలసి వచ్చినది. ఇండియా ప్రభుత్వము వారు కోరుటవలననే. ఇండియా ప్రభుత్వము వారు ఇట్లు కోరుటకు కారణము వారు బ్రిటిషు యిండియాలో తయారుచేయబడు అగ్గిపెట్టెలపై పన్ను వసూలు చేయదలచుటయు, సంస్థానములలో ఇటువంటి పన్ను లేనిచో బ్రిటిషు ఇండియావారు అగ్గిపెట్టెల పరిశ్రమలను సంస్థానములలో స్థాపించుకొని పన్నును తప్పించుకొందురను భయమున్నూ అయియున్నది. ఈ కారణమును తృప్తిపరచుటకు ఇండియా ప్రభుత్వమువారు తమ రాజ్యమందు తయారుచేయబడు అగ్గిపెట్టెలపై ఎంతపన్ను విధింతురో చూచి అంతమాత్రమే విధించిన చాలదా? మొదట ఇండియా ప్రభుత్వము యొక్క ఆర్థికసభ్యుడు కోరియుండినట్టియు, ఈ ఏప్రిలు ౧ వ తేదినుండి మనరాష్ట్రమందు అమలుపరుపబడుచున్నట్టియు పన్ను రేటు బ్రిటిషు ఇండియాలో, అమలుపరుప బడుటకు ముందే, శాసనసభ వారిచే మార్చబడినది. ఇండియా ప్రభుత్వమువారును ఈ మార్పు నంగీకరించినారు. ఈ మార్పు ప్రకారము అగ్గిపెట్టె ౧౦౦ పుల్లలుగల అగ్గిపెట్టెలపై ౧౨౮ కి ఒక రూపాయ వంతునను, ఈ లెక్కన ౫౦ పుల్లలపెట్టెలపై వాటికి తగినట్లును ౭౦ పుల్లల పెట్టెలపై వాటికి తగినట్లును పన్ను అమలు పరుచబడును. ఈ విధముగా పన్నును అమలుపరచిన తర్వాతగూడ కల్దారు మూడు పాయీలకొక అగ్గిపెట్టె బజారులో అమ్ముకుపోవునట్టిది ఉండగలదని ఆశింపబడుచున్నది. ఈ మార్పు అగ్గిపెట్టెల పరిశ్రమయొక్క అభివృద్ధి క్రొత్త పన్నువలన తగ్గకుండునందులకై చేయబడినది. ఈ మార్చిన రేట్ల వల్లనే ప్రభుత్వము వారును తమకు ఎక్కువ ఆదాయము వచ్చునని ఆశించిరి.

మన రాష్ట్రమందలి అగ్గిపెట్టెలపరిశ్రమ బ్రిటిషు యిండియాలో దానికంటె ఎక్కువ అభివృద్ధిచెందిన దికాదుగదా? అట్టి సందర్భములో బ్రిటిషు యిండియాలో పరిశ్రమ అంగీకరింపజాలని పన్నును మన రాష్ట్రీయ పరిశ్రమమాత్రము భరింపజాలునా? నిప్పుపెట్టె ప్రతిదినము వాడుక ఉపయోగించునట్టి వస్తువు. ఈ క్రొత్త పన్నువలన ధనవంతులగు కొద్దిమందికి ఏ బాధయు అనిపించకున్నను అనేకులగు బీదలకు ఖర్చు హెచ్చును. పన్నువలన నేర్పడు క్రొత్త పరిస్థితులు వారికి భారముగా నుండవలయును. మన ప్రభుత్వము వారు తమతోండరలో కొనువారినిగాని అమ్మువారినిగాని మనస్సులో నుంచుకొననట్లే యున్నది.

బరోడా ప్రభుత్వము వారిని జూడుడు. వారు అగ్గిపెట్టెలపై పన్ను విధించుటకు నిశ్చయించినను ఇండియా ప్రభుత్వము వారు ఏ రేటును అనుసరింపదగిన ఆ రేటునే స్వరాజ్యములో అమలు పరచవలెనని వారు ఉత్తరువు చేసిరి. పుదుక్కోట సంస్థానములో ప్రభుత్వము వారు పన్నును అమలుపరచుటకు ముందు తమ శాసనసభవారి అభిప్రాయమును గైకొనిరి. ఈ ఏప్రిలు నెల ౧౫ వ తేదీనాడు పుదుక్కోట శాసనసభ వారు అగ్గిపెట్టెలపై పన్నును అమలుపరచుటకు అంగీకరించిరి. పన్ను ఏ రేటు ప్రకారము అమలుపరచబడునో తెలియుటలేదు. మనరాష్ట్రమునకు గూడ శాసనసభ ఒకటి ఉన్నది గదా! మన ప్రభుత్వము వారు క్రొత్త పన్ను విషయమై శాసనసభవారి ఆమోదమును బడసిరా? అథమ పక్షమువారి యభిప్రాయమునైనను గైకొనిరా? ఈ విషయములు తెలియవచ్చుటలేదు. ప్రభుత్వము వారు పన్ను అమలుపరచుటకు ఆజ్ఞనిచ్చు సమయమున ఈ విషయములను ఒక్క ప్రకటనమూలముగానైనను తెలియజేసియుండలేదు.

రాష్ట్రీయ అగ్గిపెట్టెలపై ఎంత పన్ను విధింపబడుచున్నదో ఇతర రాజ్యముల నుండి దిగుమతియగువాటిపై అంతపన్ను విధించుటచే మన రాష్ట్రమందలి పరిశ్రమకు భయముతప్పునని ప్రభుత్వము వారు తలచినట్లున్నది. ఇది చూడగా బీదవారికి ధనము పుట్టని ఈ కాలములో ఆదాయము హెచ్చు అగుటకు తగినంతతోడ్పడకున్నను వారి ఖర్చుకు మాత్రము మరికొంత చేర్చబడినట్లైనది.

రత్న త్రయము

ఆశ్చర్యము! ఒకే దినమందు ముగ్గురు విఖ్యాతదాక్షిణాత్యులు కీర్తిశేషులగుట. సర్. శంకరనాయరు పూర్వము భారతీయుల కందరానిదని తలచబడు చుండిన గొప్ప గొప్ప ప్రభుత్వస్థానముల కన్నిటికిని అలంకరించినవాడు; ఇంకొక వైపు అమరావతి కాంగ్రెసు మహాసభకు అధ్యక్షుడైనవాడు; వారి ప్రతిభకింతకంటె ఎక్కువ నిదర్శనములనవసరము. సర్. సి. వి. కుమారస్వామిశాస్త్రిగారు న్యాయాధీశపదవులలో ఎన్ని న్నిగలవో అన్నిటిని అనుభవించినవారు, ఆడంబరము నెరుగరు. ౧౯౧౮ లో కౌలటుసంఘసభ్యత్వమొకటి మాత్రము వీర సత్యాగ్రహము యొక్క పొంగు డాక్టరు రంగాచారి చేరువిననిమద్రాసు రాజధాని ప్రజలుండరు. శస్త్రచికిత్సలో వారికే చేయి. బీదలయెడ దయ కలిగిన గుణములు దీనితో చేర బంగారమునకు పరిమళమబ్బినట్లయినది. ఇట్టి ముగ్గురును మహాపురుషులను టకు సందేహము లేదు. భారతావని నుండి ఈ మూడు రత్నములు యంత్రాంతర్ధానము పొందినదని సంఘటించుట—దీనియర్థ మేమో!

కార్వేగారి అభివందనము

(జన్మదినోత్సవ సందర్భమున "కార్వే" మహాశయునకు బాలికల ఉన్నత పాఠశాల హైదరాబాదులో చదువు బాలికలు సమర్పించిన పద్యములు)


బిరుదు వేంకట శేషయ్య బి. ఎ. గారిచే
విరచితములు

గీ. తనదు శ్రేయోభిలాషుల ధన్యవాదనార్పణ పురస్సరంబైన హార్ద భావ
సలిల పూరంబునందు మున్నాడ తూగుచు
నేడు డెబ్బదియారవ యేడు పయిన
బడగ నొకయింత నమ్రుడయి యదిగో
రమ్యతరమైన "పునహా" పురమ్మునందు
అన్నవిజ్ఞానహేతి, మాయమ్మ భావ
కాంబ నారాధన మొనర్చి యామె యెదుట
నిల్చి భక్తిశ్రద్ధలు మీరిన నేత్రుడగుచు
వేడుక నివాళినిచ్చుచున్నాడు; సోదరీమతల్లికలార! "కార్వే" మహాశ
యుండు కన్గొనుడమ్మ! నేత్రోత్సవముగ.

సీ. చదువు సంధ్యలులేక సత్త్వమేదివ మన
వారిదుస్థితికి గన్నీరునించి
స్త్రీ పురుషులభేద సిద్ధి సాక్షాత్కరించుట
సపరిహార్యంబని యాత్మ దెలిసి
భారతభావి సౌభాగ్యమెల్లను దత్త
దుచిత విద్యాప్రాప్తి నుంటనెరిగి
అందును దేశభాషాధ్యాపనము చాల
వాంఛనీయమని తత్వము గ్రహించి

గీ. మనకునై కష్టపడి జగన్మాన్యమైన
విశ్వవిద్యాలయమును స్థాపించియున్న
యట్టి మహనీయు జన్మదినాప్తి నిట్టు
లుత్సవము నేత తొంతయు నొప్పుగాదె?

మ. చదువుల్ సెప్పెటి కొందరొకగలరు మో
సారత్నముల్ నేర్వనా
చదువేదో వివరించి స్త్రీల మొకప్పు
ల్బట్ వ్రాయు థీకొళలా
స్పదులౌ లెక్కోడువా సో, గనిష్టిక నధి
ష్ఠానంబుగావించు నీ
విదవౌ రెండవవాడు గన్పడడు
కార్వే పండితగ్రామణీ!



స్థానిక వార్తలు

ఒకరైల్వే అసిస్టెంటు ఇంజినీరుకు జుర్మానా

ఖుర్దాదు ౧౭, వాడు సికింద్రాబాదు రెండవ మేజిస్ట్రేటుఅగు పి. జే. అండెర్సను గారు మ. ఘ. వ. నిజాము గారి సంస్థాన రైల్వే యిలాకాలో అసిస్టెంటు ఇంజినీరగు విల్కిన్సను మోటారుకు అజాగ్రత్తతో ప్రమాదముగా తోలినను నేరము స్థిరపరచి రూ ౭౫ జుర్మానా విధించిరి.

నేరమును దెచ్చినపోలీసు అధికారులు చెప్పినదేమన గా ఆర్డి బెహాకు ౨౭ వాడు ఉదయము సుమారు ౯॥ గంటల కు నిజాం ప్రభుత్వ ప్రభుపాఠ్య శాఖలో మెహతె మింటిను జార్క్మన్ గారు తన చిన్న కారులో సికింద్రాబాదులో అక్స్ఫర్డు వీధి నుండి పార్కులేనుగుండా జేమ్సువీధికి పోవుచుండిరి. ఒక టాంగా ఎదురుగా వచ్చుచుండెను. విల్కిన్సను తనకారులో ఈరెండింటికి మధ్యలోపోవజూచెను. అప్పుడు టాంగాకును జార్క్మన్ గారి కారుకును దెబ్బతగిలి చాలానష్టమయ్యెను. ఈ నష్టపరిహారముకొరకై వసూలుచేయబడిన జుర్మానానుండి రు ౧౦ లు టాంగా వానికిని రూ ౫౦ లు జార్క్మన్ గారికిని యిచ్చునట్లు ఆజ్ఞయొసగబడెను.

మాంత్రిక తస్కరుడు

హైదరాబాదు నగరమున సుల్తానుబజారులో హుస్సేన్ కంట్లో నుండు నారాయణదాసు అనువతడు కొన్నిరోజు లక్రిందట తాను అనుభవించిన ఒక చిత్రమైన మోసమును నగ రపోలీసులకు తెలియజేసినాడు. అతడు చెప్పినదేమనగా కొన్నిరోజులక్రిందట వానింగిబాయి అను నామెదికేరు సంస్థా యము వ సు గ తే శ నా రా య ణ అను బ్రాహ్మణుని చనవడకు గీసికొనివచ్చెనట. ఆ బ్రాహ్మణుడు కొన్ని నియమములతో నారాయణదాసుతో మాట్లాడికొన్నట్లు కొన్ని మంత్రములనుచ్చరించి ఒకకొబ్బరికాయను తెమ్మనెను కొబ్బరికాయను తేగా దానిని నారాయణ దాసు గారిమెట్టుపై పగులగొట్టెను. అప్పుడాదెంగులోనుండి రెత్తురువలె కారసాగెను. నారాయణదాసు ఆ బ్రాహ్మణుని కి గొప్ప మంత్రశక్తి గలదని నమ్మసాగెను. గణేశనారాయణ అంతట నారాయణదాసును అతనివగలనడిగెను. వాటిని మంత్రోచ్చారణతో అసలు ఉన్న వాటికంటె రెండింతలు చేయుదునని. నారాయణదాసు ఆసొమ్ములను దెచ్చియిచ్చెను. ఆ బ్రాహ్మణుడు ఆనగలచేతిలో మభిమంత్రించుచున్నట్లు చేసి ఆసొమ్ములపెట్టెను నారాయణదాసుకిచ్చి మరునాడు వచ్చెదననిచెప్పి వెడలిపోయెను.

తర్వాత మరల ఆబ్రాహ్మణుడు కనబడలేదు. నారాయణదాసుకు అనుమానముకలిగెను, పెట్టెతెరచిచూడగా నగలు లేవు. రూ. ౬౦౦౦లు మొదలు రూ ౧౦౦౦౦ వరకు సొమ్ముల విలువయుండునని తలచుచున్నారు. పోలీసువారు ఈవిషయమై తీవ్రముగా పరిశోధన చేయుచున్నారు.

మార్వాడీ వితంతువుహత్య

దొంగనుపట్టించినవారికి రూ ౨౦౦ బహుమతి

ఖుర్దాదు ౧౦ వతేది ఉదయము హైదరాబాదులో శాలింవారాయణపరాడ్ బస్తీలో నొకయింటియందు నగరపోలీసులు సిరాజ్ శ్వేర్ రాడ్ఆను మార్వాడీ వితంతువును మెడకోయబడి చచ్చిపడియుండగా చూచిరి. అవాడుమ్యూ టిలో ఉన్న పోలీసుకానిస్టేబిలు ఒకడు ఇంటింటికి బోవుచు ఆమార్వాడీ స్త్రీ నివసించుయింటివద్ద తలుపుతట్టగా జవాబు రానందున అనుమానముతో సమీపములోనున్న మొకపోలీసు ఠాణాకు తెలియజేసెను. అక్కడనుండి కొందరుపోలీసులు అనుమానిత స్థలమునకుబోయి అక్కడొక కానిస్టేబిలు సాయఖానా తలుపుగుండా యింటిలో ప్రవేశించి చూడనప్ప టికి మార్వాడీ స్త్రీ మొదటవర్ణించిన స్థితిలో కనబడెను ఆమెశరీరముపై గుడ్డలేను ఆమెబోరగిలపడియుండెను ఆమెను ఎవడో బాకుతో పొడిచి చంపియుండవచ్చునని అనుమానింపబడెను ఆమెయింటిలోకి జీవయాత్ర గడుపుచుండెనట ఇంటిలో ఇనుపపెట్టె, పెట్టెలోనుండు వస్తువులు దొంగిలింపబడినట్లు తెలిసెను కొత్వాలుసాహెబుగారు నేరస్థుని పట్టియిచ్చినవారికి రూ ౨౦౦ ల బహుమానము నిచ్చునట్లు ప్రకటించిరి

రాయచూరు వర్తకుల మొఱ

మహారాజా బహాదరుగారికి నివేదింపబడుట

రాయచూరు పట్టణములో మార్కెట్టుచట్టమును అమలుపరచరాదని కొంతకాలమువరకైనను ఆపియుంచవలెనని ఆచటివర్తకులు కోరినట్లును, కౌన్సిల్వారుగారికి వారు ఎంతదూరము విన్నవించుకొన్నను వారిమొఱలు సఫలము కానందున వారు హైదరాబాదులో కేంద్ర ప్రభుత్వాధికారులతో మొఱపెట్టుకొనుటకై హైదరాబాదుకు వచ్చిరన్నను ఇదివరకు తెలియజేయబడియుండెను అక్కడ రాయచూరు వాణిజ్య పారిశ్రామిక శాఖవలన తమకోర్కెలు నెరవేరనందున ప్రధానమంత్రియగు మహారాజా సర్ కిషన్ ప్రసాద్ బహాదర్ గారివద్దకుపోయి జనార్దనరావు దేశాయి, వకీల్ హైకోర్టు గారిద్వారా దరఖాస్తునొకదానిని సమర్పించుకొనిరి. దేశాయిగారు వర్తకులమొఱను మహారాజా బహాదరుగారికి విశదపరచి మొఱ నాలకించవలసినదని ప్రార్థించిరి. మహారాజా బహాదరుగారుకూడ వర్తకులమొఱను శ్రద్ధతో వినినట్లు తెలియుచున్నది,

అత్తగారి క్రూరత్వము

పోచమ్మఅను ౧౦ ఏండ్లపిల్ల ౧౫ ఏండ్లవయసుగలతనభర్త యొక్క యింటిలో నివసించుచుండెను. వీరియిల్లు సికందరాబాదులోని ఘాస్మండీలో కలదు. గత ఫర్వర్దిన్ నాడు ఆమె అన్నము సరిగావండలేదని ఆమె యత్తయగు అకమ్మ ఆపిల్లయొక్క చాటుమీదను బుగ్గలమీదను వాతలుపెట్టెను. ఆ మరురోజు ఆపిల్ల అసంగతి సతని తండ్రికి తెలియజేయగా నాతడు అపిల్లను తనయింటికి పిలుచుకొనిపోయి సికిందరాబాదు ఠాణాపోలీసులకు ఈసంగతి తెలిపెను. ఈకేసును సికిందరాబాదు రెండవ మేజిస్ట్రేటుగు పి. జే. అండెర్సను గారు విఖుర్దాదు ౨౧ వ తేదినాడు విచారణకు తీసుకొనిరి. ప్రాసిక్యూషను సాక్ష్యములో అపిల్లతండ్రి రాజయ్య, రెండేండ్ల క్రిందట అకమ్మ తనకూతురి కంటిని గాయపరిచెననియు దాని ఫలితముగా రెండేండ్లు తనకూతురు చికిత్సపొందవలసివచ్చెనని చెప్పెను. అపిల్లయు అత్తగారింటికి పోవుటకు తన కిష్టములేదని తెలిపెను.

మరల విచారణకు కేసు వాయిదా వేయబడెను.

అగ్నిప్రమాదము

హైదరాబాదు కిషన్‌గంజులో ఒకకంసాలివాని దుకాణమునకు ఏప్రిలు ౨౨ వ తేది సాయంత్రము నిప్పంటుకొనెను. కంసాలివాడు కుంపటిలో మండుచున్న నిప్పు నటులనే యుంచి అన్నముకొరకువెళ్ళెను. అచటనున్న కొయ్యకు నిప్పంటుకొని ప్రక్కనున్న దుకాణమునకుకూడ ప్రాకెను. ఆదుకాణమునందు అమ్మకమునకై గడ్డియుంచబడియుండెను సమాచారము వెంటనే ఫైర్ బ్రిగేడువారికి తెలుపబడెను. వెంటనే ఫైర్ బ్రిగేడువారువచ్చి అగ్నివలన గొప్పనష్టము కలుగకముందే దానిని చల్లార్చివేసిరి.

వడ్లాగసురావుల రాక

మధ్యపరగణాలలో రైపట్ పహాద్‌లో నుండు వడ్లాగసులు హైదరాబాదులోనికి అపరిమితముగా వచ్చుచున్నట్లు తెలియుచున్నది. ఈవలసవచ్చుచున్న వడ్లాగసుల విషయమై జాగ్రత్తగా కనిపెట్టియుండవలసినదని అసఫాబాదు, నాందేడు, పర్భిణి జిల్లాలపోలీసు అధికారులకు మధ్యపరగణాల పోలీసు కమీషనర్ తెలిపెను

క్షయరోగ చికిత్సశాల

వికారాబాదునకు ఆరుమైళ్లదూరమునందు గోపుగుండము అనునొక గ్రామమున్నది. ఇది హైదరాబాదు మట్టమునకు ౫౦౦ అడుగుల ఎత్తుననున్నది ఇచట క్షయరోగ చికిత్సశాల స్థాపించుటకు ఎంతఖర్చు అగునది లెక్కలు వైద్యశాఖాధికారులచే తయారుచేయబడెను. మ. ఘ. వ. నిజాం ప్రభుత్వముయొక్క అనుమతికై ఈలెక్కలు పంపబడును. చీఫ్ ఇంజనియరుగారు, యింకొ యితరవుద్యోగస్థులు ఈచోటును తనిఖీ చేసియుండిరి. వైద్యశాఖవారీచోటును యొప్పుకొనిరి. త్వరలో ఈచికిత్సశాల స్థాపింపబడునని నమ్మబడుచున్నది

ఉద్యోగ విషయము

పారిశ్రామిక ఎంజనీరగు జి హెచ్ కర్మర్కారు తనవుద్యోగమును భగవానుగారికిచ్చి పూనాకువెళ్లిరి

మహారాజా సర్ కిషన్ ప్రసాదు బహాదరుగారి ఎస్టేటునకు సెక్రెటరీగానుండే రావుగారు ఖుర్దాదు ౧౧ వ తేది సాయంత్రము పుత్తూర యిండియా సంచారమునకు వెళ్లిరి తిరు నెల అఘరువారములో తిరిగివత్తురు

హైదరాబాదుమీదుగా విమానమార్గము

నిజాముప్రభుత్వముతో టాటాకంపెనీవారిసంధి

హైదరాబాదు (దక్కన్) ఏప్రిలు ౨౫:—

కరాచీమద్రాసు విమానటపా హైదరాబాదుమీదుగా పొగించుటకు కొన్ని నెలలనుండి మ. ఘ. వ. నిజాం ప్రభుత్వముతో టాటాకంపెనీవారు సంప్రదించుచుండిరి. సమాధానము కుదిరినటుల తెలియుచున్నది. త్వరలోనే టపా హైదరాబాదుమీదుగా వెళ్లును. టాటాకంపెనీవారికి భారతప్రభుత్వముతో ౧౯౪౩ సంకి అక్టోబరు ౧౫ తేదివరకు కంట్రాక్టు గలదు. నిజాం ప్రభుత్వమువారి కంట్రాక్టుకూడ యింతకాలముండును. టపామార్గమును మార్చినందుల కగుఖర్చుకుగాను నిజాముప్రభుత్వము కంట్రాక్టు ప్రారంభమై నప్పటినుండి ౫ సంకి వరకు సంకి ౧కి రు ౨౦౦౦౦ టాటాకంపెనీవారికి చెల్లింపవలసియుండును, తర్వాతి సంవత్సరమునకు రు ౧౫,౦౦౦ చెల్లించవలెను. షరతులకు నిజాముప్రభుత్వమువారు సమ్మతించినటుల టాటాకంపెని తెలియజేసిరి.

నిజాముప్రభుత్వము విమానప్రస్థానము యేర్పాటుచేసి కొనువరకు హాకింపేట స్టేషనునే ఉపయోగించుకొనుట కు భారత ప్రభుత్వమువారు సమ్మతించినటుల తెలియుచున్నది.

డాక్టర్ పెడ్డ్రికుగారికి సింక్యాంగురాజ్యము

లాహోరులో ఖండనము సత్యము

దక్కను హైదరాబాదు, ఏప్రిలు ౨౫:—

“నాకు సింకియాంగు దేశమును రాజ్యాధిపత్యము నిచ్చుటనుగూర్చి నేనుమీ కొరిగించినదంతయు సత్యమే. ఇదిపరిహాసమని యెవరో యొకరు కుశస్థానమునుండి లాహోరులోనున్న బాబు అలీఖాను గారికి వ్రాసినారు తెలిసినది. ఇదివరకు నాదగలవారి ఉద్దేశమేకాదు. పేరుప్రఖ్యాతులు గలవారికందరికిని శత్రువులుందురు. అటులనే నాకుగూడ కొందరు శత్రువులుండవచ్చును. బాబు అలీఖాను గారి కాలేఖను వ్రాసినవారి నిగూర్చి నాకేమియును తెలియదు కుశస్థాన మొకచిన్నదేశము. ఆదేశములో నితడెచటివాడో, యేజాతివాడో, యెవడో నాకు తెలియదు ఆ నాదేశమున నొకప్రముఖుని వెల్లడించుట అతనిఅభిప్రాయమైయుండును. దానినతడు స్పష్టముగా తెలిపియుండలేదు. అవిమర్శన చరుడగా నాకున్న వ్యవచ్చినదేగాని మరెట్టివిమర్శనమును కలుగలేదు. ఈరాజ్యాధిపత్యమునుగూర్చి గొప్పగాచెప్పు కొనవలెనను వశ్రీపాయము నాకెంతమాత్రమును లేదు నేను తూర్పుదేశములో సంచారము చేసినపుడు నేను జపాను, చీనా గుండు సుదేశములకు వెళ్లియుంటిని. ఈవిషయము ఆదేశములలో చాలమందికి తెలియును. ఈవార్త యింగ్లీషుపత్రికలలో ప్రకటింపబడినందువనే నేనుయిండియాకు వచ్చినవిమ్మట నిజస్థితిని ప్రకటింపవలసివచ్చినది. నేను మహాత్మునదియనుటయు కొరకు ముప్పదేళ్ల నుండి సేవచేయుచున్నాను. అదియే నాజీవితముయొక్క చరితార్థము అనిషెల్డ్రేకుగారు ఏప్రిలు ౨౫ వ తేదియాదు ఆసోసియేటెడు ప్రెస్ విలేఖరితో తెలిపెను. ఇతడు త్వరలోనే బొంబాయివెళ్లి అటనుండి సిమ్లాను అఫ్ఘనుస్థానమువరకు వెళ్లును.

నిజాంరాష్ట్రములో క్రొత్త ఆంగ్లేయునికి ఉద్యోగము?

సంయుక్తరాష్ట్ర విద్యాశాఖ డైరెక్టరు ఎ. హెచ్. మాకెంజీగారు వచ్చేమేడు ఉద్యోగము చాలించుకొనెదరు. తరువాత హైదరాబాదు రాజ్యములో నేదో పదవికి నియమింపబడుదురని తెలియుచున్నది. హారవుగారు సం॥రానికి విద్యాశాఖడైరెక్టరుగా వీరిస్థానే వచ్చెదరని తెలియుచున్నది.

జాగీర్దారులకు శిక్షణ

కళాశాలలో తమచదువును ముగించుకొని, కొంతకాలములో తమ ఎస్టేటు అధికారము స్వీకరించు జాగీర్దారుకు తగుశిక్షణ నొసంగవలయునని జాగీర్దార్ల కళాశాలబోర్డుచే గావించబడిన తీర్మానమును భూమ్యాదాయ శాఖవారామోదించిరి. దీనికై ఏర్పాటులు త్వరలో పూర్తిగావింపబడును.

అక్కౌంటెంటు జనరలుగారి యుత్తరువు

అక్కౌంటెంటు జనరలుగారి కార్యాలయమునుండి ఈ క్రింది ఉత్తరువు వివిధ ప్రభుత్వ శాఖోద్యోగులకు పంపబడినది. శాఖల యున్నతాధికారులు ఆయా ప్రభుత్వ లెక్కలపు పేరులను తాము స్వయముగా చూచి పరీక్షించి ప్రాతికోంగా జేసి వారిచే సంతకము, పరీక్షించినతేదిని వ్రాసి తొలిత అభిప్రాయములను చెప్పుకొనుటలో ప్రాముఖ్యము లెక్కలను స్వయముగా పరిశీలించవలసియున్న ఆయా అధికారులు ఇంతకాలము మాపిన అశ్రద్ధవలననే ప్రభుత్వ ధనము ఇతరోపయోగమునకు ఖర్చు అగుటకు అవకాశ మేర్పడుచున్నది. ఇట్లు జరుగకుండ అరికట్టుటకై ఈ యుత్తరువు గావింపబడినది.

ఆనగొంది సంస్థానము

ఆనగొందిసంస్థాన ప్రభువగు రాజా కృష్ణదేవరాయలు గారు యిప్పుడు శిక్షణ పొందుచున్నారు. త్వరలోనే సంస్థానాధిపత్యము వహింతురు.

కాలమానస్థితి

౧౯౩౪ జూను ౧౦ తో అంతమగువారము

వర్షములు

మహారాష్ట్రభాగములో ఔరంగాబాదు జిల్లాలో తప్ప తక్కిన జిల్లాలలో అక్కడక్కడ తేలికవర్షము కురిసెను. తెలింగాణాలో కొలదిచోట్లలోగూడ తేలికవర్షము కురిసెను. బీదరు జిల్లాలో హుమినాబాదులోను ఆదిలాబాదు జిల్లాలో రాజూరాలోను వడగండ్లవాన కురిసెను. రాష్ట్రమున సరాసరి ౦.౧౭ అంగుళములు కురిసెను. ఎండలెక్కువగా నుండెను. మేఘములు కొద్దిగానుండెను.

పంటలు

రబ్బీపంట పూర్తియైనది. ఖరీఫ్ కలుపుతీయుచున్నారు. నల్గొండజిల్లాలో అక్కడక్కడను కరీంనగరు, మహబూబునగరు, రాయచూరు జిల్లాలలో కొలదిభాగములలోను కోతజరుగుచున్నది. మెదకులో పంటకు తెగులుపట్టినది. మహారాష్ట్రములోను తెలంగాణాలో కొన్నిచోట్లలోను ఖరీఫుభూములు దున్నబడుచున్నవి.

నీళ్లు, మేత

నల్గొండలో కొన్నిచోట్లలో తప్ప త్రాగుటకు నీరును పశువులమేతయు చాలాచోట్ల దొరకుచునేయున్నవి. నల్గొండలో పశువులకు మేతతగ్గిపోవుచున్నట్లున్నది. వరంగల్లు, కరీంనగరు, మహబూబునగరు నాందేడు, ఉస్మానాబాదులో కొన్నిచోట్లలో పశువులవ్యాధి విశేషముగానున్నది.

ధాన్యములధరలు

ఈ వారమున గోధుమలధరలు స్థిరముగా హాలీ రూ౧కి ౧౦౪ శేర్లవంతున అమ్మబడుచుండెను గాని బియ్యము యొక్కయు జొన్నలయొక్కయు ధరలు అంతకంతకు తగ్గుచున్నట్లుండెను. బియ్యము సరాసరిలెక్కన హాలీ రూ౧కి ౯ శేర్లవంతునను జొన్నలు హాలీ రూ౧కి ౧౫౹౦ శేర్లవంతునను అమ్మబడుచుండెను.

కాలమానస్థితి

౧౯౩౪ జూను ౧౭ తో అంతమగువారము

వర్షములు

ఆరేడు జిల్లాలనుండి వర్షము వడగండ్లతోను ఉరుములతోను సమకురిసినట్లు తెలిసినది. రాష్ట్రమునకంతయు సరాసరి ౮౫ సెంట్లుకురిసెను.

పంటలు

ఖరీఫ్ కు దున్నియుండి వడగండ్లవర్షముచే బాధపడినది. చెఱకుపంట అక్కడక్కడ బాగున్నది. ఖరీఫుభూమిని దున్నుటకు ఈవారములో వర్షములన్ని అనుకూలమైనది.

నీరు, మేత

జిల్లాలలో నంతటను, నీరు మేత చాలియున్నది. వరంగల్లులో కొన్నిచోట్లమాత్రము మేత నము. నీరున్న చాలినంత లేదని కొఱకబడుచున్నారు. నిజామాబాదు నల్గొండజిల్లాలలో అక్కడక్కడ నీరుతక్కువగుచున్నది. వరంగల్లు కరీంనగరు, ఆదిలాబాదు, నిజామాబాదు, మహబూబునగరు, పర్భణి ఉస్మానాబాదు జిల్లాలలో పశువుల వ్యాధి యున్నది.

ధాన్యముల చిల్లరధరలు

ఈ రాష్ట్రమునకంతయు మొత్తముమీద ధరలు సామాన్యముగా నీక్రింది విధముగ నుండెను.

గోధుమలు	హాలీ	రూ ౧కి	౧౦౪	శేర్లు
బియ్యము	"	"	౯౪	"
జొన్నలు	"	"	౧౫౪	"

ఎల్లిగిసె, అవాలపంటలు

౧౩౪౩-౪౪ ఫసలీకి రెండవఅంచనా

౧౯౩౩-౩౪ తో ముగియు ౫ సంవత్సరములకు సరాసరి లెక్క ఎల్లిగిసె అవాలు ఈ రాష్ట్రములో పండింపబడు భూమి విస్తీర్ణము ఇండియాలో ఇవి పండింపబడు మొత్తము భూమిలో నూటికి ౧౦౦౦౦ లో ౫౬౪ ఎకరములు ౧౯౩ ఎకరములున్నది. ఈ అంచనాలో పంటలయొక్క పరిస్థితి తెలుపబడినది. ఎంతపండినది ౧౯౩౪ మే నెలలో మూడవ అంచనాలో తెలియజేయబడును. పంటల స్థితి బాగుగనే యున్నది.

ఈ పంటల విషయమున ప్రత్యేకమైన మొదటి రెండవ అంచనా యిదియే మొదటిసారి కావున గత సంవత్సరమునందలి కడపటి అంచనాతో దీనిని పోల్చుటకై క్రింద యందు తెలియబడుచున్నవి.

పంట	రెండవ అంచనా ౧౯౩౩-౩౪	కడపటి అంచనా ౧౯౩౨-౩౩	౧౦౦కి ఎంత ఎక్కువ
ఎల్లిగిసె	౨౫౯౪౭౯	౭౬౯౭౩౨	౩౩౪౯
అవాలు	౧౦౩౪౧	౧౦౭౭౦	౧౧౯
	౩౬౯౩౨౦	౭౩౯౫౯౭	

అనగా గతసంవత్సరపు కడపటి అంచనాపై పదివేల ఎకరములకు ౩౭౩౦ ఎకరముల వంతున హెచ్చుదలయైనది. యీ హెచ్చుదలకు ఇదివరకు రానిచోట్లనుండి యిప్పుడు లెక్కలువచ్చియుండుట కొంతవరకును కాలస్థితి అనుకూలముగానుండుట కొంతవరకును కారణమైయున్నవి.

జనన మరణములు

జూను ౧౯౩౪ నుండి ౯ జూను ౧౯౩౪ వరకు

హైదరాబాదు పురపాలక సంఘమువారి అధికారమునకులోబడిన ప్రదేశములలో ఈవారమందు మొత్తము ౩౩౬ మంది మరణించిరి. అందులో మలేరియావలన ౯౫ మంది, స్ఫోటకమువలన ౧౫౦ మంది ప్లేగువలన ౪ మంది మరణించిరి. పెద్దను ప్లేగులవలన ౪ గురుచచ్చిరి.

యీవారములో ౪౧ మంది పురుషులును ౭౬ మంది స్త్రీలును ఇట్లు మొత్తము ౧౧౭ మంది జన్మించిరి.

చమురు యంత్రమునకు రూ ౨౫౦౦౦ ల అప్పునిచ్చుట

రాయచూరు జిల్లాలో మస్కిభాగములో శ్రీమంత్ శ్రీనివాసరావు దేశాయిగారికి రూ ౨౫౦౦౦ అప్పునిచ్చుటకు మన నిజాం ప్రభుత్వమువారు అంగీకరించిరి.

నగరములో విఠల్ నామసంత మేళములు

సహస్రకోటి శ్రీవిఠల్ నామ సంకీర్తన ఇట్లు తెలుపబడుచున్నది:—

శ్రీ క్షీరపండరి క్షేత్రోద్ధారకులగు శ్రీ విఠలదాసు భక్తవృకింకారముగారిచే వారి క్షేత్రమున సహస్రకోటి విఠలనామ ప్రచారము ప్రారంభింపబడి రెండేండ్లు కావచ్చినది. ప్రతి సంవత్సరము కార్తీకమాసములో బ్రహ్మోత్సవ సమయమునకు వివిధదేశములనుండి ముప్పదికోట్ల విఠలనామములను లిఖించితెచ్చి క్షీరపండరిక్షేత్రము (చిలకలపూడి, మచిలీపట్టణము)లో విఠోబాదేవుని కర్పించుచున్నారు. గత కార్తీక బ్రహ్మోత్సవమునకు సుమారు రెండువందలకోట్ల విఠలనామములు చేరెను. వేయికోట్లకుపయింగను ౫౦౦ కోట్ల నామములు పూర్తి కావలసియున్నందున అందుకై సంకల్పము ౧౯౩౫ లోపల జరుపుటకై నిశ్చయించబడినది.

అందు మొదటిది హైదరాబాదులో సుల్తాన్ బజారులో నుండు హనుమాన్ టేకిలో రాజాబహాదూర్, దివాన్ బహాదుర్, సేట్ ఖాకమల్ ఇందర్మల్ జైన ధర్మశాలలో అధిక వైశాఖ బ॥ ౪ గురువారమునకు సరియగు ౩ మే ౧౯౩౪ నుండి ప్రారంభమై అధిక వైశాఖ బ ౧౫ శుక్రవారమునకు సరియగు ౧౧ మే ౧౯౩౪ తారీఖున గోపాలకాల మహోత్సవముతో పూర్తియగును. రెండవసంత మేళము సికింద్రాబాదు పురవాస్తవ్యులు జరుపుటకు ప్రయత్నించుచున్నారు.

కడపటివార్తలు

కాంగ్రెసు స్వరాజ్యపక్షము

కాంగ్రెసు శాసనోల్లంఘనమును విరమించుటకు తీర్మానించుటకు అఖిలభారత కాంగ్రెసు కమిటీసభ అనుమతించినచో కాని అట్టి తీర్మానము జరుపరాదని స్వరాజ్య పక్షవాదులు తెలుపుచుండగా ఆ సభ యెక్కడ ఎప్పుడు జరుపవలెనను విషయమున వివాదము అధికమైనందున అఖిలభారత కాంగ్రెసు కార్యదర్శి కార్యాలయమునుండి ఒక ప్రకటనతో తెలుపబడినది. ఇంగ్లాండులో స్వరాజ్య పక్షమువారు ఇదివరకు అనుకొనినట్లు సభ జరుపగలుగనిచో అందు స్వరాజ్య పక్షమేర్పడుటవలననే నిబంధనలు తీర్మానింపబడుననియు, తర్వాత మే ౧౨, ౧౯ తేదులనాడు పాట్నాలో అఖిలభారత కాంగ్రెసు కమిటీసభ జరుపబడుననియు ఈ విజ్ఞాపనను పూర్తిచేయు సామర్థ్యము కావలెననియు తెలుపబడినది.

కాంగ్రెసు స్వరాజ్యపక్షమువారు భారతీయ ప్రజలకు తెల్లప్రభుత్వ రాజ్యాంగము యుక్తమైనది కాదనియంగము పై ఎన్నికలలో పాల్గొనదలచుచున్నారు, ఇప్పటి అసెంబ్లీ కాలము ముగింపజేసినచో కొత్త మరల ఎన్నికలు జరుగునపుడు కాంగ్రెసువారు అందులో పాల్గొనగలుగుదురు. అసెంబ్లీని ముగింపజేయుదరా కాలమును పెంచుదురా అను విషయమున వైస్రాయిగారికిని ఇండియామంత్రి శామ్యూల్ హోరుగారికిని తీవ్రముగా ఉత్తరప్రత్యుత్తరములు జరుగుచున్నవి. వైస్రాయిగారు ఎన్నికలను జరుపవలెనని సంచితముగా తలచుచున్నారనియు ఇంగ్లాండులో ఇండియా కార్యదర్శిగారు అందుకు ప్రతికూలముగా నున్నారనియు వార్తలు ప్రకటితముగా నున్నవి. ఆఖరుకు పరిష్కార మెట్లగునో కాని ఎన్నికలు జరుపకున్నచో ఇండియా రౌండుటేబులు స్వరాజ్యపక్షమువారి భావములకు ఫలితము పడినట్లు అర్థమగునని ఇండియా ప్రభుత్వమువారి భయము, హోరుగారు ఎన్నికలు జరిగినచో కాంగ్రెసువారు శాసనసభలలోనే ప్రభుత్వమునకు ప్రతిబంధక మేర్పరతురని భయపడుచున్నారు, ఇది ఇప్పుడు అందరి అనుకొను వార్తలు.

యూరపియను సార్జెంటుపై రివాల్వరు గుండ్లు

లాహోరులో ఐ ఏ యఫ్ ఆఫీసరగు స్కాట్లండుగారు గత గురువారము సాయంకాలము తన యింటివాకిట కోర్టుకు పోవుటకు సిద్ధముగా నుండగా ఎవరో అయింటి ప్రహరీగోడపైనుండి కాల్పులు రివాల్వరు ఆ ఆఫీసరుపై విసిరిరి. సార్జెంటు కాలుకు తగిలి తీవ్రముగా గాయపడెను. దగ్గర యున్న పిల్లలకు ప్రమాదము కలుగలేదు. సార్జెంటుపై గుండ్లు పేల్చిన వారు తప్పించుకొని పోయిరి. ఇంతలో పోలీసువారు కలుగజేసుకొని ఒక యువకుని పట్టుకొనిరి. నేరస్థుడు మహారాష్ట్రుడని తెలియవచ్చినది. అతనివద్ద రివాల్వరు దొరికినది. నేరమును ప్రేరేపించినవారెవ్వరని తెలుపబడుచున్నది.

దక్షిణ బీహారులో సనాతనుల ఆగ్రహము

మహాత్మునికి లాఠీలతోను రాళ్లతోను స్వాగతము

మే నెల ౨౯ వ తేది ఉదయము ౭-౧/౪ గంటలకు మహాత్ముడు జసీడులో రైలుదిగగనే సనాతనులనేకులు నల్లజండాలతో గాంధిమహాత్ముని వారి అనుచరులను ముట్టడించిరి. మహాత్ముడు దేవఘర్ మరియు మోటారు నెక్కెను. సనాతనులు మోటారుమీద వాళ్లను లాఠీలను విసరసాగిరి. అందువలన మోటారుపైను వెనుకవైపునందు అద్దములు పగిలి చీలుముక్కలుగా పడెను. అనుయాయులందరు వెనుక నిలువబడి చెప్పకపోవుటచే మహాత్ముడుకూడ కొంచెముగా బాధపడియుండెను. తెలియపడు మహాత్మునకు బలమైన గాయములు తగిలియుండవలసినది. కారుయొక్క వెనుకవైపు అద్దములు పగులగొట్టుటవలన ఒక మంది గాయపడిరి, వారిలో కొందరు తీవ్రముగా గాయపడిరి. సనాతనులలోకూడ కొందరు గాయపడిరి.

మరల నిట్లే జరగకుండుటకై మహాత్ముడు తమ బసలోకి పోవుదారిని కాపాడుచేసిన స్త్రీలు పహరా నిల్పిరి. ఆ కట్టుబాటులకు వారు తమకు జరిగిన కొంత మంది యుండగా సనాతనులు కొంతసేపటికి నల్లజండాలు పట్టుకొని నినదించిరి. కాంగ్రెస్ స్త్రీల నగలను దోచుకొను యత్నించిరి.

అక్కడలోకూడ సనాతనులు దౌర్జన్యము చేయుటవలన ఒక కాలండిలకు తగిలెను. కాంగ్రెసువారు కొందరు దెబ్బలుతిని పడిపోయిరి. సంఘటనలు జరిగినవారు మొత్తము పంట్ల మాలో చేరిరి.

సంస్థానవార్తలు

కచ్ సంస్థాన రైతులయిక్కట్లు

కచ్ సంస్థానములో సర్కారు అధికారులు రైతుల ప్రతినిధులను పలుయిక్కట్లపాలు చేయుచున్నట్లు తెలియుచున్నది. ఈవిషయమై విచారించి తమకష్టములను తీర్చవలసినదని రైతులు ప్రభుత్వమువారికి ఎంతమొర పెట్టుకొన్నను లాభములేకపోయెను. కాబట్టి కష్టములన్నిటిని రైతులు కచ్ సంస్థాన ప్రజామహాసభవారికి నివేదింపదలచి యున్నారు.

గ్వాలియరుపోలీసుల సాహసము, నేర్పు

గ్వాలియరు సంస్థానమునకు ప్రధాననగరమగు గ్వాలియరులో ఈమధ్య బందిపోట్లు ఎక్కువైనందున పోలీసు అధికారులు దీనికి మూలకారకులైన వారిని పట్టుకొనదలచి ఏప్రిలు ౧౫ నాడు తగుయేర్పాట్లుచేసికొని పని ప్రారంభించిరి. బందిపోటు దొంగలు కొందరు సంస్థానము వెలుపలనుండువారు సంస్థానములో ఒకచోట మకాము వేసి యున్నారని తెలియగానే పోలీసులు దనపోలులో ఒక యంగడికి ఆనాడే సాయంకాలము పోయిరి. వెంటనే యింటిలోనుండి రివాల్వరుతో కొందరు కాల్చిరి. పోలీసువారు భయపడక ధైర్యముతో పనిచేయగా యిరువురు అనుమానితులు అరెస్టుచేయబడిరి. ఇండ్లకు కన్నములు వేయు సాధనములు దొరకెను. ఇంకను బంగారువెండిరివాల్వర్లు లభించెను ఆనాడే రాత్రి యీదొంగల గుంపునాయకుడను అనుమానముతో ఒకరును మరియొకరును పట్టుకొనబడిరి. ఈదొంగలు బొంబాయి, అజ్మీరు, రాజపుటానా మొదలగు వివిధ రాష్ట్రములలో తమవ్యాపారము చేయుచున్నారని ఊహింపబడుచున్నది.

సుర్గుంజ సంస్థానములో అభివృద్ధి

సుర్గుంజసంస్థాన పరిపాలనమందు ౧౯౩౩ వ సంవత్సరములో జరిగినఅభివృద్ధి సిఫారసులలో ఉపదేశకుల (సలహాదారుల)ను కొందరిని నియోగించుట, ఒకటి శాసనమహాసభ (శాసనసభవంటిది) ప్రజలకు ప్రభుత్వము చేయుచున్న లెజిస్లేటివ్ బోధనకు ఏర్పాటుచేయబడినది. ఈసభలో ౧౫ మందిన సభ్యులుండిరి. దానిలో ౭ మంది అధికారులు. ఈసభకు మొదటి అధ్యక్షుడు యువరాజు.

ఈసంస్థానములో ప్రభుత్వమువారు వసూలుచేయు భూమిశిస్తు రూ ౨౦,౫౫౧ లుండగా ౧౯౩౩ లో రైతులకు రూ ౧౯౯౦-౩౭ ల భూమిశిస్తు మాఫీచేయబడెను. ఈవిషయములన్నియు ౧౯౩౩ వ సంవత్సరపు పరిపాలనానివేదికయందు తెలియజేయబడినవి. విద్యాశాఖలో కూడ ఎక్కువ అభివృద్ధి జరిగినట్లు నివేదిక తెలియజేయుచున్నది. [illegible] చేయబడెను.

నూతనకాశ్మీర శాసనసభ

తత్కాలీన నిబంధనలు

బహుశా అక్టోబరులో మొదటిసమావేశము

కాశ్మీర సంస్థానముయొక్క క్రొత్త అసెంబ్లీ [మొదటిశాసనసభా భాగము] కి నిబంధనలను ఏప్రిల్ ౧౯ నాడు జారీచేసిరి. ఈనిబంధనలు గ్లాన్సీకమిషనుయొక్క సిఫారసుల ననుసరించి యున్నవి. రాజ్యాంగమంత్రియు మింటో-మార్లే సంస్కరణముల తరువాత బ్రిటిష్ఇండియాలో ప్రవేశపెట్టబడినట్టిదానిని పోలియుండును.

ఈనిబంధనలు అసెంబ్లీసభ్యులకు వాక్స్వాతంత్ర్యము, సర్కారువారి ఆదాయవ్యయములు మొదలగువాటిని విమర్శించుటకు స్వాతంత్ర్యము —ఈహక్కులను ఒసగుచున్నది.

అసెంబ్లీకొన్ని విషయములను చర్చింపజాలదు. ఇవిఏవనగా (౧) ఘనతవహించిన ప్రభువుగారికిగాని ప్రభువుగారి వంశములో నెవరికైనగాని, లేకవారి సొంతపనులను నిర్వహించు ఉద్యోగులకుగాని సంబంధించినపనులు; (౨) కాశ్మీరసంస్థానముతో చక్రవర్తిగారికిగాని లేక విదేశప్రభుత్వములకుగాని లేక ఇండియాలోని ఇతరసంస్థానములకుగాని గల సంబంధములు, సంధులు, (౩) జిల్గిట్, లడక్ సరిహద్దులనుగూర్చిన విషయములు; (౪) ఇలాకాదారులకుగాని జాగీర్దారులకుగాని ప్రత్యేకముగా వారిసనదులచే యొసంగబడిన హక్కులు (౫) సంస్థానప్రవేశముయొక్క యేర్పాటు, శిక్షణము, పరీక్షలు, [౬] ప్రస్తుతము ఘనతవహించిన మహారాజుగారి మంత్రులవిచారణలో నున్నట్టియు షెడ్యూలులో సూచింపబడినట్టియు సంస్థానప్రభుత్వ శాఖలు; (౭) ధర్మార్థశాఖలు, [౮] ఈనిబంధనలలో చెప్పబడిన యేర్పాట్లును, ఏర్పాట్లననుసరించి చేయబడు నిబంధనలను, వాటినిమార్చుటగాని.

సంస్థానముయొక్క శాసనసభలో ఒకభాగము కౌన్సిలు అనబడును. ఇంకొకభాగము అసెంబ్లీ అనబడును కౌన్సిలు ప్రధానమంత్రి అధ్యక్షుడుగ నుండును ఘనతవహించిన ప్రభువుగారు నియోగించునట్టి ఇతరమంత్రులతో కూడి సంస్థానముయొక్క పరిపాలనను ప్రభుత్వమున నిర్వహించును.

అసెంబ్లీయొక్క అధ్యక్షుని ఘనతవహించిన ప్రభువుగారు తమకు తోచినంతకాలమువరకు నియోగింతురు అసెంబ్లీని ప్రభువుగారురద్దుచేసిననేగాని లేక దానికాలమును పొడిగించిననేగాని అది మొదటసమావేశమైనది మొదలుకొని మూడేండ్లు పనిచేయును. సాధారణముగా అసెంబ్లీని అక్టోబరులో శ్రీనగరములోను మార్చిలో జమ్ములోను ఇట్లు రెండుసమావేశములను జరుపును. అసెంబ్లీ ఏశాసనమునైనను నిరాకరించినను అందులో మార్పులుగావించినను ప్రభువుగారు మొదట చర్చింపబడిన శాసనము మంచి ప్రభుత్వమునకును సంస్థానములో శాంతికిని అవసరమైనదని తలచునప్పుడు దాని నమలులోనుంచుటకు సర్టిఫికేషన్ అధికారమును (అసెంబ్లీవారుచేయు నిరాకరణనుగాని మార్పునుగాని త్రోసివేయు అధికారమును) గల్గియేయుందురు.

ఇప్పుడు అసెంబ్లీయొక్క మొదటిసమావేశము అక్టోబరునెలలో జరుగవచ్చును.

సాక్ష్యమును సృజించరాదు

బరోడా హైకోర్టుహెచ్చరిక

బరోడాహైకోర్టుకు ఒకఅప్పీలు కేసు విచారణకువచ్చెను. నవ్సారి సెషన్సుజడ్జి ఒకస్త్రీతన భర్తకు అన్నములో విషముకలిపి నందువలన సెషన్సుజడ్జి ఆమె దోషముచేసినదని స్థిరపరచెను. ఆయన ఆస్త్రీయొక్క ఉపభర్తయగు మరియొకరిపై పోలీసువారు నేరము మోపి యుండినను వదలిపెట్టెను కాని పోలీసువారు వదలిపెట్టకూడదని హైకోర్టుకు అప్పీలుచేసిరి. హైకోర్టువారు ఆ స్త్రీయొక్క దోషమును స్థిరపరచుటకు ప్రత్యక్షప్రమాణముగా నుండదగిన సాక్ష్యమేదియు లేదని స్త్రీని వదలివేసిరి. పోలీసువారి అప్పీలును త్రోసివేసిరి తీర్పుచెప్పు సాక్ష్యమును వెదకికనుగొనవలసినదేని ప్రాసెక్యూషనువారి వాదమును సమర్థించుకొనుటకుగాను సాక్ష్యమును సృష్టించుట నేరమగునని హెచ్చరిక నిచ్చిరి.

కపుర్తలలో మొహరంగలభా

కపుర్తలసంస్థానమందు సుల్తానుపూరులో ఏప్రిలు ౨౧ నాడును ౨౨ నాడును కొందరు మహమ్మదీయులు ప్రభుత్వమువారు నిషేధించినతోవలలోగుండా మొహరం ఊరేగింపులను నడిపించుటవలన పోలీసువారికిని సంఘర్షణ జరిగెను. మహమ్మదీయులు ౨౧ నాడు పోలీసుల చేతులలోనుండి లాఠీలను లాగికొని వాటిచే పోలీసులనే చావమోదిరి. ఆదివారమునాడు వారు జట్లుజట్లుగా పోయిమరిచెట్లు కొమ్మలను కోయుచుండగా ౧౫ మంది అరెస్టుచేయబడిరి. సుల్తానుపూరులోను కపుర్తలలోను మహమ్మదీయులు హర్తాల్ చేయుచున్నారు.

బరోడాలో ప్రజామండల ప్రచారము

అబ్బాస్ త్యాబ్జీగారు ప్రజామండలపక్షమున ప్రచారముచేయుటకై బరోడాజిల్లాలో ౫ తాలూకాలలో సంచారముచేసి ముగించి అడిగినంతకు తగినంతధనము వసూలైనందున ప్రజలకు కృతజ్ఞత చెప్పిరి. ప్రజామండలమువకై వసూలైన ధనము ప్రజోపయోగ[illegible] వినియోగింపబడునని చెప్పిరి.

దాకరు సుమంతు మెహతాగారు [illegible] పటేలుగారు జవాబుచెప్పుచు బరోడా ప్రజామండల ప్రచారకులు [illegible] గ్రామములకు పోయి చూచినచో [illegible] ఆ గ్రామజనులకు [illegible] సూచించుచున్నారు.

కడితాలూకా ప్రజా మహాసభయొక్క మొదటిసమావేశము మెహసాన్నాజిల్లాలో కడిలో [illegible] పటేలుగారి అధ్యక్షతక్రింద ఏప్రిలు [illegible] తేదిని జరుగునని తెలిసియున్నది.

[illegible] రైల్వేమహాసభ

[illegible] రైల్వేల ట్రాఫిక్ ఆడిటు మహాసభయొక్క [illegible] సమావేశము [illegible] జరిగెను [illegible] రైల్వే యొక్క ట్రాఫిక్ [illegible] అధ్యక్షత [illegible] రైల్వేలలో ప్రయాణముచేయు ప్రజలకు [illegible] రైల్వేలతో సంబంధము [illegible] అనుకూలమైన [illegible] ప్రయాణికుల [illegible] ఏర్పాటుచేయుటమేలు అను విషయములన్నియు చర్చింపబడెను. క్రొత్త సంవత్సరమునకు అధ్యక్షుని [illegible] ఎన్నుకొన్న పిమ్మట సమావేశము ముగిసెను.

పన్ను చెల్లించువారి సంఘము.

[illegible] స్థానము [illegible] ఏప్రిలు [illegible] తేదినాడు [illegible] గారి అధ్యక్షతక్రింద ఒక బహిరంగసభ జరిగెను. అప్పుడు పన్నులు [illegible] పురపాలక సంఘమునకుగాని సంస్థానప్రభుత్వమునకుగాని నివేదించుటకై పన్నులు చెల్లించువారి సంఘమనుపేర నొక సంఘము స్థాపింపబడెను. [illegible] పనిచేయుటకొరకు [illegible] కార్యదర్శియు ఒక కోశాధ్యక్షుడును ఎన్నుకొనబడిరి.

లవణ్యప్రసాదు వలన శాంతి భంగ భయము

[illegible] లవణ్యప్రసాదు [illegible] ఏప్రిలు [illegible] తేదినాడు [illegible] ప్రజాశాంతి భంగము [illegible] లవణ్యప్రసాదు [illegible] నిరాకరించినందున [illegible] వెళ్ళిపోయెను.

లవణ్యప్రసాదుపై రాజద్రోహనేరము

[illegible] లవణ్యప్రసాదు [illegible] ప్రసాదు [illegible] ప్రభుత్వము [illegible] లవణ్యప్రసాదు [illegible] సందర్భములలో శాంతి భంగకర [illegible] చెప్పగలిగిరి.

లవణ్యప్రసాదుపై [illegible] తెలుపబడినది. [illegible] మహారాజాగారి [illegible] ప్రభుత్వము [illegible] కొల్పుచున్నారని [illegible].

వింతలు విశేషములు

మూగచెవిటి భార్యాభర్తలు

భార్య మరియొక మూగచెవిటివానిని ప్రేమించుట

[illegible] లోని [illegible] ఒక మూగచెవిటివానికి ఒక మూగచెవిటి భార్యయుండెను. ఆమె మరియొక మూగచెవిటివానిని ప్రేమించెను. వారు మాటలు [illegible] భార్యాభర్తలవలె మెలగదలచుకొనిరి. వారి [illegible] లోనికి [illegible] క్రొత్త మగడు ఒక కత్తితో పాతభర్తను చంపుటకై వెళ్లెను. కాని ప్రాతభర్తయే రెండవవానిని [illegible] చంపెను.

౨౨ ఏండ్లకు పెండ్లి ౫౦ ఏండ్లకు విడాకులు

[illegible] అనునతడు తన ౨౨ వ యేట [illegible] వివాహమాడెను. తన ౯౦ వ యేట ౬౦ ఏండ్లవయస్సుగల తనభార్యను వదలివేసెను.

భీమానిచ్చు యంత్రము

[illegible] భీమాచేసుకొను విషయము [illegible] క్రొత్త పద్ధతి అవలంబింపబడుచున్నది. ఈపద్ధతిలో ౭ రోజులవరకు ఏవిధమైన ఆపదలకు గాని భీమాచేయించుకొనవచ్చును.

[illegible] భీమాచేసుకొనదలచినవారు అందులో [illegible] వేసి [illegible] చిన్నిలువవచ్చును. దానితోనరిఖాస్తు [illegible] రంధ్రములో [illegible] నుకకు [illegible] వెంటనే పట్టానిచ్చును [illegible] పట్టా జారీచేయబడి నప్పటికి సరియైన కాలమును [illegible] ౭ రోజులలోగా ప్రమాదము జరిగిన [illegible] పట్టాదారు పైకము కొరకు దరఖాస్తు వేయును. [illegible] కనివ్వబడును.

పిల్లియొక్క ఆత్మహత్య

[illegible] లో [illegible] ఒక స్త్రీ [illegible] పిల్లి [illegible] క్రొత్త యింటికి తీసుకొనిపోగానే [illegible] వెళ్లెను. దానినాకర్షించుటకు చేపలు, పాలు, [illegible] రుచికరములగు పదార్థముల పెట్టిరిగాని [illegible] దాని నాకర్షింప లేకపోయెను. పిమ్మట [illegible] చిన్నసందులో [illegible] పిమ్మటదాని [illegible] అదిచనిపోయెను.

దేవాలయములో దొంగతనము

[illegible] ప్రకటన

[illegible]

[illegible] సంఘము —

[illegible] ౧౦ [illegible]

[illegible]

క్రొత్తరికార్డులు

1 నెం. FT. 8192 రు. "శివతేజా"—దంపుభాగము—శ్రీ బళ్ళారి రాఘవాచార్యులు. II నెం. FT. 8193 రు. "పరిత్రాణాయ"—రంగనాయకమ్మ. III నెం. FT. 8194 రు. "అటలాను రారా" "నోకలుగుదునా"—శ్రీ ఎస్. ఆర్. సీతారామశర్మ. బెంగళూరు IV నెం. FT. 8195 రు. "కొలము సాగనివ్వను" —గరలావ్యార, మ. రామ. V నెం. FT. 8196 రు. కమ్మరకొట్టు—శ్రీయుత వి. నాగయ్య, టి. శ్రీనివాసాచారి, శ్రీ. వి. రామస్వామి అయ్యంగారు, శ్రీయుత వి. ఆర్. రాధ ఎస్. ఆర్. సీతారామశర్మ, బి. ఎల్. కుట్టప్పగార్లు VI నెం. FT. 2651 "శాకిని శకము"—ఆరణి సత్యనారాయణ.

కేటలాగు ఉచితముగా యివ్వబడును.

ఆర్డరు:— బి. జి. చిమలిగి
గౌలిగూడ—హైదరాబాదు (దక్కను)

గోలకొండపత్రికా కార్యాలయమున వెలకుదొరకు గ్రంథములు

హిందువుల పండుగలు	1-8-0
ఉచ్ఛల విషాదనాటకము	0-12-0
శిశురక్షణ	0-12-0
కృష్ణార్జున సంవాదము	0-6-0
సంఘోద్ధరణ	0-6-0
కర్నూలురాజ వంశావళి	0-2-0
కృష్ణాలహరి	0-1-0
సుధాలహరి	0-2-0
జీసికంటిరామ శతకము	0-1-0
బమ్మెరపోతనామాత్యవిజయము (హరికథ)	0-1-6
తిప్పన్న చరిత్ర	0-0-6
రఘునాథ	0-1-6
చారుమినార్	0-1-0
పంచముల చరిత్ర	0-3-0
హోలీకల్దారు జంత్రి	0-2-0
కౌల్లు కబూలియ్యతులు 100 కి	2-0-0
ప్రామిసరీనోట్లు ,,	2-0-0

వలయువారు—
గోలకొండపత్రికాలయము త్రూపుబజారు,
హైదాబాదు (దక్కన్)

వర్తకులకు లాభము

గోలకొండ పత్రికయందు [illegible] లాభము పొందుదురు. [illegible]
[illegible] గోలకొండపత్రిక హైదరాబాదు, [illegible]

REG. No. H. 45

Reg. No. M. 2185

STAMP

Printed and published by C. Ramakrishna Reddy at the Golkonda Power Press, Hyderabad Editor K Balakrishna Reddy.